మా అన్న బిడ్డవు.. నిన్ను మేం మరువం



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితను ఆశీర్వదిస్తున్న ముస్లిం మహిళ

- బొల్లారంలో నివేదితకు దీవెనలతో భరోసా
- బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత ప్రచారానికి అనూహ్య స్పందన

బొల్లారం, ఏప్రిల్ 21: నీవు మా సాయన్న బిడ్డవు.. నిన్ను మేం మరువం బిడ్డా.. అంటూ బొల్లారం పరిధిలోని పలు కాలనీలు, బస్తీల ఓటర్లు కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి.నివేదితకు దీవెనలందించారు. ఆదివారం సాయంత్రం 8వ వార్డు పరిధిలోని రిసాలబజార్, పెన్షపురా బస్తీ ప్రజలు బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. బోర్డు మాజీ సభ్యుడు లోక్‌నాథ్‌తో కలిసి నివేదిత ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలుస్తూ కారుగుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు సంపూర్ణ మద్దతు పలికారు. సాయన్న కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రచారంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, రవికుమార్, సీనియర్ నాయకులు ఉమేశ్, ఉదయ్, ఇక్బాల్, వెంకటేశ్‌యాదవ్, శివ, అమర్, గౌరమ్మ, స్నేహ, గీత తదితరులు పాల్గొన్నారు.

రిసాలబజార్ ప్రచారంలో నివేదితను అక్షింతలతో ఆశీర్వదిస్తున్న మహిళ

రిసాలబజార్ చౌరస్తా వద్ద చిప్స్ వేసి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత

ఆదరించండి... అండగా ఉంటా

- బీఆర్ఎస్‌తోనే కంటోన్మెంట్ అభివృద్ధి
- ఆరో వార్డులో గులాబీ పాదయాత్రకు అపూర్వ స్పందన
- ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత

ఆరో వార్డులో పాదయాత్రలో భాగంగా కరపత్రాలను పంచుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, నాయకులు

కంటోన్మెంట్, ఏప్రిల్ 21: కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురుతేనే అభివృద్ధి సాధ్యమని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత అన్నారు. అన్నివర్గాల దీవెనలతో కంటోన్మెంట్ నియోజకవర్గంలో గులాబీజెండా ఎగరడం ఖాయమని అన్నారు. దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్యనందిత ఆశయ సాధన కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ మేరకు కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ఆరోవార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్‌తో కలిసి పాదయాత్ర చేపట్టారు. తాడ్‌బండ్, తవాయ్‌పురాతో పాటు పలు బస్తీల్లో పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా జనం నుంచి అపూర్వమైన స్పందన లభించింది. జనమంతా మంగళహారతులతో నివేదితకు నీరాజనాలు పలికారు. జై కేసీఆర్, జయహో బీఆర్ఎస్ నినాదాలతో హోరెత్తించారు. ప్రతి ఇంటికి వెళ్లి తెలంగాణ ప్రభుత్వంలో కేసీఆర్ అందించిన పథకాలను, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను అందిస్తూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటువేయాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేర్చిన బీఆర్ఎస్‌ను దీవించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పాదయాత్రలో ఎక్కడికెళ్లినా అద్వితీయమైన స్పందన లభిస్తోందన్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న చొరవతో ఆరోవార్డులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు. సాయన్నలాగే తాను కూడా ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని చెప్పారు. తనను భారీ మెజార్టీతో ఆశీర్వదిస్తే కంటోన్మెంట్ అభివృద్ధి మరింత జోరందుకుంటుందని నివేదిత పేర్కొన్నారు. ఓట్ల కోసం బీజేపీ, కాంగ్రెస్ చిల్లర డ్రామాలాడుతున్నాయని విమర్శించారు. పాదయాత్రలో సీనియర్ నాయకులు దీనానాథ్‌యాదవ్, మురళీయాదవ్, గోవింద్, వంగల మల్లేశ్, ఝూన్సీ, జయరాం, యశ్వంత్, నరహరి, హేమలత, గుడియమ్మ, సాయిచరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



పూలదుకాణం నిర్వాహకుడికి కరపత్రం అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, మాజీ సభ్యుడు లోక్‌నాథ్

పాదయాత్రలో భాగంగా తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, పార్టీ నాయకులు

నాయకత్వ లక్షణాలపై సదస్సు

రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్, బేగంపేట్ శ్రీశక్తి హోటల్ మేనేజ్‌మెంట్, ఐహెచ్ఎం శ్రీశక్తి సంయుక్తాధ్వర్యంలో బేగంపేట్‌లోని ఫ్యామిలీ వరల్డ్ క్లబ్‌లో విద్యార్థులకు నాయకత్వ లక్షణాలపై సదస్సు జరిగింది. వీటితో పాటు ఉద్యోగ నైపుణ్యాలపై వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ జ్యోతిరెడ్డి, రాజగోపాల్, మూర్తి వడపల్లి, రాంప్రసాద్, సురేశ్‌గుప్త, ఇండియా టూరిజం అసిస్టెంట్ డైరక్టర్ కృపాకర్, కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్య పింజల, అనితచంద్రన్, అనీశ్‌బెనర్జీ పాల్గొన్నారు. – బేగంపేట్, ఏప్రిల్ 21

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

పాదచారులకు మజ్జిగ పంపిణీ చేసిన స్కై ఫౌండేషన్ సభ్యులు

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 21: పద్మారావునగర్‌కు చెందిన స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పాదచారులకు, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు మజ్జిగ, మంచినీళ్ల ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎండల తీవ్రతను గుర్తించి ప్రతి వారం మజ్జిగ, తాగునీరు పంపిణీ చేస్తున్నామని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షురాలు పావని తెలిపారు. ఎండలు చాలా తీవ్రంగా ఉన్నాయని, అన్ని ప్రధాన కూడళ్లు, బస్టాండ్లు, చేంజ్ ఓవర్ పాయింట్లలో తాగునీరు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని వారు పేర్కొన్నారు.

ఎస్‌బీఐ కాంట్రాక్ట్ వర్కర్స్‌కు 30వేల వేతనం ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్

చిక్కడపల్లి, ఏప్రిల్ 21: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ)లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ కనీస వేతనం రూ.30వేలకు పెంచాలని ఆల్‌ఇండియా ఎస్‌బీఐ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జాతీయ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎస్‌బీఐలో కాంట్రాక్ట్ వర్కర్స్‌తో 12 గంటల వెట్టి చాకిరి చేయించుకుంటూ వేతనం కేవలం రూ.15,000 చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రలో ఎస్‌బీఐ కాంట్రాక్ట్ వర్కర్స్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 7వేల మంది కాంట్రాక్ట్ వర్కర్స్ ఉన్నారని, 8 గంటలకు మించి పనిచేస్తే అదనపు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంకు యాజమాన్యం వర్కర్స్‌కు 30 రోజుల వేతనం ఇస్తుండగా కాంట్రాక్టర్స్ మా త్రం 26రోజులకే చెల్లిస్తూ 4 రోజుల వేతనాన్ని జేబులో వేసుకుంటూ వర్కర్స్ పొట్టకొడుతున్నారని మండిపడ్డారు. సమావేశంలో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్లేశ్, ప్రధాన కార్యదర్శి పాండు, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

చర్చి ప్రార్థనల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత

తిరుమలగిరి గ్రేస్ గాస్పల్ చర్చిలో చిన్నారిని ముద్దుచేస్తున్న కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత

బొల్లారం, ఏప్రిల్ 21: కంటోన్మెంట్ ఏడో వార్డు తిరుమలగిరిలోని లాల్‌బజార్ సీఎస్ఐ గ్యారీసన్ వెస్లీ చర్చి, గ్రేస్ గాస్పల్ చర్చిలను ఆదివారం కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత సందర్శించారు. అనంతరం చర్చిల్లో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్నారు.

రెండో వార్డు పరిధిలో..

రెండో వార్డు పరిధిలోని రసూల్‌పురా న్యూ లైఫ్ ప్రేయర్ పవర్ చర్చిలో నిర్వహించిన ప్రార్థనల్లో కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత పాల్గొన్నారు. పాస్టర్ జోసఫ్, స్టువర్ట్, క్లేమెట్ రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేబీ శంకర్ రాజు, చంద్రశేఖర్, రెనాల్డ్, మహేశ్, చర్చి కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పుట్‌పాత్‌ల ఆక్రమణదారులపై ట్రాఫిక్ కొరడా

నామాలగుండులో ద్విచక్ర వాహనానికి చలాన్ విధిస్తున్న ట్రాఫిక్ పోలీసులు(ఫైల్)

సికింద్రాబాద్, ఏప్రిల్ 21: సికింద్రాబాద్‌లో ట్రాఫిక్ పోలీసులు పుట్‌పాత్‌ల ఆక్రమణదారులపై కొరడా ఝుళిపిస్తున్నారు. ప్రతీరోజు సాయంత్రం ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. పుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించరాదని అవగాహన కల్పిస్తున్నారు. ఆక్రమిస్తే ఇతరులకు ఇబ్బందులు కలుగుతాయని వివరిస్తున్నారు. అలాగే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, చిరు వ్యాపారులకు నామ మాత్రపు ఫైన్ విధిస్తున్నారు. అసలే ఇరుకైన రోడ్లు దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు గుర్తించిన ట్రాఫిక్ పోలీస్ అధికారులు, ఆపరేషన్ రోప్ పేరుతో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. వ్యాపారులను కలిసి వారికి పూర్తి అవగాహన కల్పించి రోడ్లను ఆక్రమించొద్దని పోలీసులు సూచిస్తున్నారు.

గోల్కొండలో ఇద్దరు బాలురు అదృశ్యం

బిలాల్, రహీం

మెహిదీపట్నం ఏప్రిల్ 21 : మదర్సాలో చదువుకోవడానికి వచ్చిన ఇద్దరు బాలలు అదృశ్యమైన ఘటన గోల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగుచూసింది. ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. గోల్కొండ సాలెనగర్ కంచలో ఉన్న జమీయా మదర్సాలో మల్లేపల్లికి చెం దిన మహ్మద్ బిలాల్(10), మహ్మద్ రహీం(8)లు ఖురాన్‌ను అభ్యసిస్తున్నారు. వీరిద్దరూ ఈనెల 19న మదర్సా నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అంతటా వెతికినా ఫలితం లేకపోవడంతో కుటుంబసభ్యులు గోల్కొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

సీసీ నగర్‌లో మహిళ..

యాదమ్మ(ఫైల్)

కవాడిగూడ, ఏప్రిల్ 21: పనికి వెళ్లిన మహిళ అదృశ్యమైన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్పెక్టర్ డి. రాజు తెలిపిన వివరాల ప్రకారం.. పీఎస్ పరిధిలోని సీసీ నగర్‌కు చెందిన యాదమ్మ(44) ఈ నెల 12న పనికి వెళ్లి తిరిగి రాలేదు. భర్త దేవయ్య, బంధువులు అంతటా వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో దేవయ్య ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

సికింద్రాబాద్, ఏప్రిల్ 21: బీఆర్ఎస్ సికింద్రాబాద్ అసెంబ్లీ స్థాయి సమావేశం సోమవారం జరుగనున్నదని ఆ పార్టీ సీనియర్ నాయకుడు గరికపాటి చంద్రశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ శ్రేణులు, బూత్ స్థాయి కమిటీ క్రియాశీలక పార్టీ శ్రేణులు హాజరవుతారని చెప్పారు. సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని మధురానగర్‌లోని రాఘవ గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, అనుభంద సంఘాల ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

'ఉద్యమకారుడు పద్మారావు గెలుపు ఖాయం'

కె.దేవేందర్

బన్సీలాల్ పేట్, ఏప్రిల్ 21: తెలంగాణ ఉద్యమంలో తమను ప్రోత్సాహించిన ఉద్యమకారుడు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్ భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని బోయిగూడ బీఆర్ఎస్ నాయకుడు కె.దేవేందర్ అన్నారు. సికింద్రాబాద్ ప్రజలకు అత్యంత ఆప్తుడు, ప్రజా సేవలో రెండున్నర దశాబ్దాల అనుభవం కలిగిన పద్మారావు లాంటి నేత లోక్‌సభ సభ్యుడిగా ఉంటే మరింత అభివృద్ధి సాధ్యమన్నారు. పద్మారావును గెలిపించేందుకు ఉద్యమకారులమైన తాము కృషి చేస్తామని దేవేందర్ అన్నారు.

బీఆర్ఎస్‌దే విజయం

మల్లూరి అనిల్

మల్లూరి అనిల్

సికింద్రాబాద్, ఏప్రిల్ 21: లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని తెలంగాణ ఉద్యమకారుడు మల్లూరి అనిల్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. నిత్యం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న తీగుళ్ల పద్మారావు రానున్న ఎన్నికల్లో సికింద్రాబాద్ లోక్‌సభ నియోజవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. అందుకు ప్రఒక్కరూ కృషి చేయాలని కోరారు. లోక్‌సభ పరధిలోని ఏడు నియోజకవర్గాల్లో పద్మారావుకు మంచి ఆదరణ లభిస్తున్నదని చెప్పారు. అంకితభావంతో పని చేస్తున్న పద్మారావుగౌడ్ విజయం సాధిస్తారని పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ బాడీ బిల్డింగ్ అండ్ ఫిట్‌నెస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అల్వాల్‌లో ఈ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ సీనియర్ నాయకుడు డాక్టర్ నరసింహన్ కన్నన్ హాజరై, విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ నవీన్, ప్రధాన కార్యదర్శి జార్జి ఫ్రాన్సిస్, అర్వింద్, జీవీ బాల్‌రాజు, రజాక్, అల్తాఫ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

– బొల్లారం

కందుకూరి వీరేశలింగం పంతులుకు నివాళి

ముషీరాబాద్, ఏప్రి ల్ 21: చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా ఆది వారం ప్రముఖ సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు సంస్మరణ సభ జరి గింది. కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ కార్పొ రేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొని వీరేశలింగం పంతులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాటి మూఢ నమ్మకాల సమాజాన్ని ఎదిరించి సామాజిక సంస్కరణలకు బీజం వేసిన మహనీయుడు కందుకూరి వీరేశలింగం అని కొనియాడారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పొత్తూరి సుబ్బారావు, సత్యనారాయణమూర్తి, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వీరేశలింగం పంతులు చిత్రపటం వద్ద నివాళులర్పించిన కోలేటి దామోదర్‌గుప్త, తదితరులు

ఘనంగా మహావీరుడి జయంతి

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం మహావీర్‌జయంతిని జైన్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో జైన్ సేవాసంఘ్ అధ్యక్షుడు యోగేశ్ సింఘీ, మైనార్టీ కమిషన్ సభ్యులు హిమాన్షుబాప్నా, అశోక్ జైన్, సురేశ్‌సురానా, కైలాష్ బండారి, సుభాష్ జైన్ తదితరులు పాల్గొన్నారు. – అబిడ్స్